తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
గురువారం, ఆగస్టు 14, 2025 | సంపుటి-1 సంచిక-245 పేజీలు-13
The Largest Readers Local Digital Daily

## గుమ్మడిదల ఎర్ర చెరువు
# కట్టకు పగుళ్లు

- పరిశీలించిన మున్సిపల్ కమిషనర్
- వరుస వర్షాలతో భద్రత చర్యలు
- ఇరిగేషన్ శాఖ అధికారులకు నివేదిక



2

## తాండ సమస్యను
# అధికారుల దృష్టికి తీసుకెళ్తా

- సత్వరమే పరిష్కారం అయ్యేలా కృషి చేస్తా
- మున్యా నాయక్ తండాను సందర్శించిన సబ్ కలెక్టర్ ఉమా హారతి

2






లంచం కొట్టు..
ఆర్డర్ పట్టు!

- జిల్లా పంచాయతీ అధికారి డిమాండ్
- సంగారెడ్డి డీపీవో సాయిబాబాపై ప్రజావాణిలో ఫిర్యాదు
- కోర్టు అనుమతులున్నా జాన్తానై
- గత డీపీవో ఆర్డరు ఇచ్చినా వేధింపులే
- రూ.2 లక్షలు డిమాండ్ చేసిన డీపీవో
- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన కారోబార్
- వెలుగులోకి వచ్చిన డీపీవో లీలలు
- అవినీతికి నిలయంగా పంచాయతీ శాఖ

వివరాలు 10లో

ప్రభుత్వ కార్యాలయాల్లో లంచావతారులు పెరిగిపోతున్నారు. బిల్లులు మంజూరు చేయాలన్నా.. దస్త్రాలు ఉన్నతాధికారులకు పంపాలన్నా, రిజిస్ట్రేషన్ ఇలా ప్రతి పనికి కొందరు అధికారులు, సిబ్బంది ధర నిర్ణయించి వసూళ్లకు పాల్పడుతున్నారు. లంచాలు ముట్టజెప్పందే దస్త్రాలు ముందుకు కదలడం లేదు. ఒకవైపు అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు చేస్తూ పలువురిని పట్టుకుని కేసులు నమోదు చేస్తున్నప్పటికీ లంచావతారుల ఆగడాలకు అడ్డుకట్ట పడడం లేదు. తాజాగా సంగారెడ్డి జిల్లా పంచాయతీ అధికారిపైనే గ్రామ పంచాయతీలో గతంలో పనిచేసిన కారోబార్ జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో చర్చనీయాంశంగా మారింది. ఏకంగా జిల్లా పంచాయతీ అధికారి(డీపీఓ) అవినీతిపై ఫిర్యాదు చేయడం ఆ శాఖలో నెలకొన్న అవినీతి అధికారుల భాగోతం బయటపడింది. ఇప్పటికే డీపీవోపై అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



పెద్దబాసు
బ్లాక్ మెయిల్
దందా!?

పంచాయతీరాజ్ శాఖ సంగారెడ్డి జిల్లాలో అభాసుపాలవుతోంది...ఆ శాఖలో పనిచేసే ఉన్నతాధికారి (పెద్దబాసు) అవినీతి, అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఇదే శాఖలో పనిచేసిన ఓ చిరుద్యోగి తిరిగి ఉద్యోగంలో చేరేందుకు రెండు లక్షలు డిమాండ్ చేసిన విషయాన్ని ఏకంగా జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీంతో పెద్దబాసు భాగోతం ఒక్కసారిగా వెలుగులోకి వచ్చింది. సిరి దినపత్రికలో పతాక శీర్షికన కథనం రావడంతో జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేయడమే కాకుండా పెద్దబాసు అవినీతి లీలలు ఏకరువు పెడుతున్నారు. చిరుద్యోగి నుండి మొదలుకొని పైస్థాయి అధికారి వరకు ఎవరినీ వదిలిపెట్టకుండా అక్రమ వసూళ్ళే తన కర్తవ్యంగా సదరు పెద్దబాసు కోట్లాది రూపాయలు దోచుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అతని

సిరి ఎఫెక్ట్

# సంగారెడ్డి డీపీవో సాయిబాబాపై వేటు!

- కమీషనర్ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశం
- వీడియో కాన్ఫరెన్స్‌లో వెల్లడించిన కమీషనర్
- మరో రెండు రోజులు సెలవు పెట్టిన డీపీవో
- సోమవారం తర్వాత కొత్త డీపీవో నియామకం

సంగారెడ్డి జిల్లా పంచాయతీ శాఖలో అవినీతికి మంగళం పాడారు..అవినీతి కూపంలో కూరుకుపోయిన జిల్లా పంచాయతీ అధికారిపై ఆ శాఖ ఉన్నతాధికారులు వేటు వేశారు. సిరి దినపత్రికలో జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా అవినీతి లీలలపై వరుస కథనాలు ప్రచురించడంతో స్పందించిన జిల్లా కలెక్టర్, ఆ శాఖ ఉన్నతాధికారులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దీంతో డీపీవో సాయిబాబా గత ఐదవ తేదీ నుండి 12వ తేదీ వరకు సెలవుపై వెళ్ళారు. తాజాగా బుధవారం పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీపీవో ఎక్కడా అని అడుగగా అతను సెలవుపై ఉన్నాడని జిల్లా అధికారులు చెప్పగా అతని సేవలు జిల్లాకు చాలని, వెంటనే అతన్ని కమిషనర్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. అయితే డీపీవో సాయిబాబా ఈనెల 12వ తేదీ వరకు సెలవులో ఉండగా మరో రెండు రోజులు పొడిగించుకున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే కమీషనర్ ఆదేశాలు జారీ చేయడంతో ఇక జిల్లా నుండి డీపీవో విముక్తి లభించిందని ఆ శాఖ ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

3

- గర్భిణీలను ముందుగానే సమీప ఆసుపత్రులకు తరలించాలి
- బ్రిడ్జిలు వాగులు వంకల వద్దకు ప్రజలు వెళ్లద్దు
- అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు బయటకు రావద్దు
- కంట్రోల్ రూమ్ నెంబర్ 08455 276155
- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య
- ఎస్పీ పరితోష్ పంకజ్ తో కలిసి వరద ప్రభావ ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్



# అప్రమత్తంగా ఉండాలి

మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు

5

## వర్షాలు తగ్గే వరకు
# ప్రత్యామ్నాయ మార్గంలో వెళ్లాలి

- భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- పొంగిపొర్లుతున్న వాగులు వంకలను దాటడానికి ప్రయత్నించవద్దు
- అత్యవసర సమయంలో డైల్ 100
- జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712656739 నంబర్ ను సంప్రదించండి
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

4



## సింగూర్ ప్రాజెక్టులోకి భారీగా వరద

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



## నేడు సంగారెడ్డి జిల్లాలోని విద్యా సంస్థలకు సెలవు

- సంగారెడ్డి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు

# గుమ్మడిదల ఎర్ర చెరువు కట్టకు పగుళ్లు





- పరిశీలించిన మున్సిపల్ కమిషనర్
- వరుస వర్షాలతో భద్రత చర్యలు
- ఇరిగేషన్ శాఖ అధికారులకు నివేదిక

**గుమ్మడిదల, ఆగస్టు 13 (సిరి న్యూస్):** వరుస వర్షాల వల్ల ఎర్ర చెట్టు కట్టకు గతంలో ఉన్న పగుళ్ల వల్ల ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్త చర్యలాకు గాను గుమ్మడిదల పురపాలక సంఘం కమిషనర్ దశరథ పరిశీలించారు. పురపాలక సంఘం పరిధిలోని అతిపెద్ద చెరువు అయినా ఎర్ర చెరువు కట్టకు ఏర్పడిన పగుళ్ల వల్ల ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్నందున చెరువు కట్ట భద్రతను కాపాడేందుకు బుధవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. పరిశీలనలో కట్టలో బలహీనమైన భాగాలను గుర్తించిన కమిషనర్ గుర్తించారు. వర్షపు నీటి ఒత్తిడి వల్ల నష్టం జరగకుండా తక్షణ మరమ్మతులు చేపట్టాలని సంబంధిత మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగాలకు ఆదేశించారు. కట్ట పరిస్థితిపై ఇరిగేషన్ అధికారులకు నివేదికను పంపుతానని తెలిపారు. కట్ట నిర్మాణం దృఢంగా ఉండే విధంగా ఇంజనీరింగ్ అధికారులకు చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాల వల్ల ముందస్తు జాగ్రత్తగా ప్రమాదాలు జరగకూడదని ఉద్దేశ్యంతో చెరువు కట్ట సమీపానికి ఎవరు కూడా వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ వెంబడి మాజీ సర్పంచ్ తులసీదాస్ సాగర్, ఆలయ కమిటీ చైర్మన్ మద్దుల బాల్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు ఆకుల ఆంజనేయులు, జైపాల్ రెడ్డి, మున్సిపల్ అధికారులు ప్రభాకర్, నారాయణ పాల్గొన్నారు.

### చెరువు కట్టకు పగుళ్లు

అధికారుల దృష్టికి తీసుకువచ్చిన సిరి దినపత్రిక

గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని అతిపెద్ద చెరువు అయినా ఎర్ర చెరువు కట్టకు పగుళ్లు అనే శీర్షికను సిరి దినపత్రికల్లో గతంలో అధికారుల దృష్టికి తీసుకువచ్చిన విషయం విధితమే. వర్షాకాలంలో పడే వర్షాల వల్ల చెరువు కట్ట పరిస్థితి ప్రమాద భరితంగా ఉంటుందన్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ విషయమై మున్సిపల్ శాఖ అధికారులు పరిశీలించి కట్ట పరిస్థితిపై ఇరిగేషన్ శాఖ అధికారులకు నివేదిక అందిస్తామని తెలుపడం జరిగింది.

# తాండ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తా

- మున్యా నాయక్ తండాను సందర్శించిన సబ్ కలెక్టర్ ఉమా హారతి



**నారాయణఖేడ్ ఆగస్టు 13 (సిరి న్యూస్):** నియోజకవర్గం నాగల్ గిద్ద మండలం శాంతినగర్ తాండ గ్రామపంచాయతీ పరిధిలోని మున్యా నాయక్ తండాను సబ్ కలెక్టర్ ఎన్ ఉమా హారతి పరిశీలించినారు. ఇటీవల తాండాకు చెందిన గర్భిణి కౌసల్య భాయ్, రోడ్డు సౌకర్యం లేక అంబులెన్స్ రాకపోవడంతో ప్రసూతి కోసం అవస్థలు పడిన విషయం తెలిసిందే. ఈ మేరకు నారాయణఖేడ్ సబ్ కలెక్టర్, ఉన్నతాధికారుల యంత్రాంగంతో తండను సందర్శించి తండకు వెళ్లే రోడ్డు మార్గాన్ని పరిశీలించారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ తాండకు వెళ్లే రోడ్డు విషయంలో పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సత్వరమే పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని ఆమె తెలిపారు. వారితో పాటు నాగల్ గిద్ద, తాసిల్దార్ శివకృష్ణ , ఎంపీడీవో మహేశ్వర రావు , ఎస్ ఐ, రామకృష్ణ , ఎంఈఓ మన్మధ కిషోర్ తండా నాయకులు తదితరులు ఉన్నారు.

సిరి కథనానికి స్పందన

# చేపల మార్కెట్‌ను అందుబాటులోకి తీసుకువస్తాం

- ఆర్ఎల్ మధుసూదన్ సంగారెడ్డి జిల్లా మత్స్యశాఖ అధికారి

జిన్నారం మండల కేంద్రంలో వసతులు లేని చేపల మార్కెట్ సిరి కథనానికి స్పందించిన జిల్లా మత్స్యశాఖ అధికారి స్పందిస్తూ చేపల మార్కెట్ ప్రారంభించినప్పటికీ జిన్నారం మండల ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులో తేవడానికి కొన్ని పనులు పెండింగ్ ఉన్నందున ప్రజలకు వినియోగంలోకి రాలేదని చాపల మార్కెట్ కు విద్యుత్ లైన్ తోపాటు మిగిలి ఉన్న అసంపూర్ణ పనులను త్వరలోనే ముగించి ప్రజలకు పూర్తిగా అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేస్తామన్నారు. ఈ మధ్యకాలంలో కేటాయించబడిన ఎమ్మెల్యే నిధులతో జిన్నారం మండల చాపల మార్కెట్ ను త్వరితగతిన పూర్తి చేస్తామని తెలియజేశారు.






వసతులు లేని చేపల మార్కెట్!

అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ట



# పేకాట రాయుళ్ల అరెస్ట్

- టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి
- పోలీసుల అదుపులో 12 మంది
- రూ.74,464 స్వాదీనం

**మెదక్ కలెక్టరేట్, ఆగస్టు 13 (సిరి న్యూస్):** జిల్లా ఎస్పీ డి.వి.శ్రీనివాస రావు ఆదేశాల మేరకు మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకట రమణ కాలనీలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న 12 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.74,464 నగదు, 19 మొబైల్ ఫోన్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని మెదక్ టౌన్ పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేయడం జరిగింది. కాగా అరెస్టు అయిన వారిలో ఏ.వినోద్. ప్రకాష్, పి.సత్యం , ఎన్. రాజేష్, ఎమ్. రాజేందర్, బి.నరేందర్ రెడ్డి, ఎమ్.రాజు, ఎస్.శేఖర్, టి.వేణు, బి.గోపాల్, కే.ఆంజనేయులు, జె.సురేష్ ఉన్నట్లు పోలీసులు తెలిపారు.




# లంచం కొట్టు.. ఆర్డర్ పట్టు!

- జిల్లా పంచాయతీ అధికారి డిమాండ్
- సంగారెడ్డి డీపీవో సాయిబాబాపై ప్రజావాణిలో ఫిర్యాదు
- కోర్టు అనుమతులున్నా జాన్‌తానై
- గత డీపీవో ఆర్డరు ఇచ్చినా వేధింపులే
- రూ.2 లక్షలు డిమాండ్ చేసిన డీపీవో
- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన కారోబార్
- వెలుగులోకి వచ్చిన డీపీవో లీలలు
- అవినీతికి నిలయంగా పంచాయతీ శాఖ

వివరాలు 10లో

ప్రభుత్వ కార్యాలయాల్లో లంచావతారులు పెరిగిపోతున్నారు. బిల్లులు మంజూరు చేయాలన్నా.. దస్త్రాలు ఉన్నతాధికారులకు పంపాలన్నా, రిజిస్ట్రేషన్ ఇలా ప్రతి పనికి కొందరు అధికారులు, సిబ్బంది ధర నిర్ణయించి వసూళ్లకు పాల్పడుతున్నారు. లంచాలు ముట్టజెప్పందే దస్త్రాలు ముందుకు కదలడం లేదు. ఒకవైపు అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు చేస్తూ పలువురిని పట్టుకుని కేసులు నమోదు చేస్తున్నప్పటికీ లంచావతారుల ఆగడాలకు అడ్డుకట్ట పడడం లేదు. తాజాగా సంగారెడ్డి జిల్లా పంచాయతీ అధికారిపైనే గ్రామ పంచాయతీలో గతంలో పనిచేసిన కారోబార్ జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో చర్చనీయాంశంగా మారింది. ఏకంగా జిల్లా పంచాయతీ అధికారి(డీపీఓ) అవినీతిపై ఫిర్యాదు చేయడం ఆ శాఖలో నెలకొన్న అవినీతి అధికారుల భాగోతం బయటపడింది. ఇప్పటికే డీపీవోపై అనేక ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

(సంగారెడ్డి ప్రతినిధి - సిరిన్యూస్)



సిరి

# పెద్దబాసు బ్లాక్ మెయిల్ దందా!?

పంచాయతీరాజ్ శాఖలో అవినీతి మోనార్క్

- అధికారం ముసుగులో అక్రమాలు
- ఉద్యోగుల నుంచి ఎడాపెడా వసూళ్ళు
- చిరుద్యోగులను సైతం వదలని వైనం
- ...ను బట్టి వసూళ్ళకు రేటు
- ...యల్ పంచాయతీల్లో వసూల్ రాజాలా ఏర్పాటు
- ...తి అధికారులతో స్పెషల్ పాలన
- ...ు బట్టి రేటు ఫిక్స్
- ...ాసు అవినీతితో విసిగిపోతున్న ఉద్యోగులు
- ...లోకి వస్తున్న అవినీతి భాగోతాలు
- ...వుతున్న సంగారెడ్డి పంచాయతీరాజ్ శాఖ

వివరాలు 3లో

పంచాయతీరాజ్ శాఖ సంగారెడ్డి జిల్లాలో అభాసుపాలవుతోంది... ఆ శాఖలో పనిచేసే ఉన్నతాధికారి (పెద్దబాసు) అవినీతి, అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఇదే శాఖలో పనిచేసిన ఓ చిరుద్యోగి తిరిగి ఉద్యోగంలో చేరేందుకు రెండు లక్షలు డిమాండ్ చేసిన విషయాన్ని ఏకంగా జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీంతో పెద్దబాసు భాగోతం ఒక్కసారిగా వెలుగులోకి వచ్చింది. సిరి దినపత్రికలో పతాక శీర్షికన కథనం రావడంతో జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేయడమే కాకుండా పెద్దబాసు అవినీతి లీలలు ఏకరువు పెడుతున్నారు. చిరుద్యోగి నుండి మొదలుకొని పైస్థాయి అధికారి వరకు ఎవరినీ వదిలిపెట్టకుండా అక్రమ వసూళ్ళే తన కర్తవ్యంగా సదరు పెద్దబాసు కోట్లాది రూపాయలు దోచుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అతని వసూళ్ళ పాలనలో విధులు నిర్వహించలేక పోతున్నామని పలువురు సిరి ప్రతినిధికి గోడు వెల్లబోసుకున్నారు. ఎవరైనా చిరుద్యోగి తప్పు చేస్తే తప్పును బేరీజు వేసి అందుకు తగ్గట్టుగా వసూలు చేయడం అతని నైజం. ఇక బదిలీలు..పోస్టింగులకు తనకు నచ్చినంత ఇస్తేనే ఫైలుపై సంతకం పడుతుంది..లేదంటే వారికి బెదిరింపులు, వేధింపులు తప్పవు. జిల్లాలో పంచాయతీరాజ్ శాఖలో అక్రమాలు, పెద్దబాసు అవినీతి భాగోతాలపై సిరి అందిస్తున్న ప్రత్యేక కథనం...


(ప్రత్యేక ప్రతినిధి సిరిన్యూస్)

# సంగారెడ్డి డీపీవో సాయిబాబాపై వేటు!

సంగారెడ్డి జిల్లా పంచాయతీ శాఖలో అవినీతికి మంగళం పాడారు..అవినీతి కూపంలో కూరుకు పోయిన జిల్లా పంచాయతీ అధికారిపై ఆ శాఖ ఉన్నతాధికారులు వేటు వేశారు. సిరి దినపత్రికలో జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా అవినీతి లీలలపై వరుస కథనాలు ప్రచు రించడంతో స్పందించిన జిల్లా కలెక్టర్, ఆ శాఖ ఉన్నతాధికారులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. దీంతో డీపీవో సాయిబాబా గత ఐదవ తేదీ నుండి 12వ తేదీ వరకు సెలవుపై వెళ్ళారు. తాజాగా బుధవారం పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా డీపీవో ఎక్కడా అని అడుగగా అతను సెలవుపై ఉన్నాడని జిల్లా అధికా రులు చెప్పగా అతని సేవలు జిల్లాకు చాలని, వెంటనే అతన్ని కమిషనర్ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. అయితే డీపీవో సాయిబాబా ఈనెల 12వ తేదీ వరకు సెలవులో ఉండగా మరో రెండు రోజులు పొడిగించుకున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలోనే కమీషనర్ ఆదేశాలు జారీ చేయడంతో ఇక జిల్లా నుండి డీపీవో విముక్తి లభించిందని ఆ శాఖ ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)

- కమీషనర్ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశం
- వీడియో కాన్ఫరెన్స్‌లో వెల్లడించిన కమీషనర్
- మరో రెండు రోజులు సెలవు పెట్టిన డీపీవో
- సోమవారం తర్వాత కొత్త డీపీవో నియామకం



లంచం కొట్టు... ఆర్డర్ పట్టు!




## భారీ స్థాయిలో అవినీతికి పాల్పడ్డ డీపీవో...

జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి అవినీతి, అక్రమాలకు పాల్పడినట్లు కిందిస్థాయి ఉద్యోగులు చెబుతున్నారు. గతంలో కూడా డీపీవో సాయిబాబా పలు జిల్లాల్లో పనిచేసినప్పుడు కూడా అనేక అవినీతి కార్యక్రమాలకు పాల్పడడంతో అతనిపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. సంగారెడ్డి డీపీవోగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి పంచాయతీ కార్యదర్శులను వేధింపులకు గురి చేశారు. ఒకదశలో కార్యదర్శులు మూకుమ్మడిగా డీపీవోపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదులు చేశారంటే అతని అవినీతి భాగోతం ఏ స్థాయిలో కొనసాగిందో అర్థమవుతోంది. చిన్నపాటి తప్పు చేస్తే భారీ స్థాయిలో మామూళ్ళు వసూలు చేయడం, ఇవ్వని వారిని నెలల తరబడి పోస్టింగు ఇవ్వకుండా వేధింపులకు గురి చేయడం అలవాటుగా మారింది. ఆదాయం బాగా ఉన్న పంచాయతీలకు బదిలీ కావాలంటే భారీ మొత్తంలో డబ్బులు డిమాండ్ చేసేవారనే ఆరోపణలు వచ్చాయి. డబ్బులు ఇచ్చిన వారికి అవసరం లేకున్నా డిప్యూటేషన్ వేయడం, డబ్బులు ఇచ్చుకోలేని వారిని వేధింపులకు గురి చేయడం అతని అలవా టుగా మారింది.

## అధికారులను కదిలించిన సిరి కథనాలు..

సంగారెడ్డి డీపీవో సాయిబాబా అవినీతి భాగోతాన్ని సిరి దినపత్రికలో వరుస కథనాలు ప్రచురితం కావడంతో ఉన్నతాధి కారులు సీరియస్‌గా పరిగణించారు. దీంతో జిల్లా కలెక్టర్ తీవ్రస్థాయిలో డీపీవోపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. డీపీవోపై సమగ్ర విచారణ చేపట్టడంతో డీపీవో సెలవుపై వెళ్ళారు. 12వ తేదీ వరకు సెలవు పెట్టిన డీపీవో తిరిగి మరో రెండు రోజులు సెలువు పెట్టడం, పంచాయతీరాజ్ కమిషనర్ సైతం తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తూ కమిషనర్ కార్యాలయానికి రిపోర్టు చేయాలని ఆదేశించడం చర్చనీయా ంశంగా మారింది.

## త్వరలో కొత్త డీపీవో?

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఏర్పాట్లు చేయాల్సిన సమయంలో డీపీవో అవినీతి భాగోతం బయటపడడం, అతను సెలవుపై వెళ్ళడంతో పంచాయతీరాజ్ శాఖలో పనులన్నీ పెండింగ్‌లో పడిపో యాయి. దీంతో జడ్పీ సీఈవోకు ఇంచార్జి బాధ్యతలు అప్పగించినప్పటికీ పూర్తి స్థాయి బాధ్యతలు ఇవ్వలేదు. అంతేగాకుండా డీపీఓను కమిషనర్ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశాలు రావడంతో సోమవారం తర్వాత కొత్త డీపీవోను నియామకం చేయనున్నట్లు తెలుస్తోంది.

# వర్షాలు తగ్గే వరకు ప్రత్యామ్నాయ మార్గంలో వెళ్లాలి

- భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- పొంగిపొర్లుతున్న వాగులు వంకలను దాటడానికి ప్రయత్నించవద్దు
- జహీరాబాద్ సబ్ డివిజన్ పరిధిలో గల చెరువు, వాగులు, బ్రిడ్జిలను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, జిల్లా ఎస్పీ
- అత్యవసర సమయంలో డైల్ 100
- జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ 8712656739 నంబర్ ను సంప్రదించండి
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 13 (సిరి న్యూస్) :** గత రెండు, మూడు రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాల దృష్ట్యా, రానున్న రెండు రోజులలో జిల్లాకు భారీ వర్ష సూచన ఉండటం, ఎగువ ప్రాంతాల నుండి వచ్చి చేరే వరద ప్రవాహం వలన చెరువులు, వాగులు, బ్రిడ్జ్ ల వద్ద పరిస్థితిని సమీక్షించడానికి జహీరాబాద్ సబ్-డివిషన్ పరిధిలో గల చెరువులు, బూచనెల్లి వాగు, నారింజ బ్రిడ్జ్, రాయిపల్లి బ్రిడ్జ్, జహారాసంఘం, న్యాలకల్, రాయికోడ్ మండలాలను సందర్శించిన జిల్లా ఎస్పీ, అత్యవసర పరిస్థితులలో తీసుకోవలసిన చర్యల గురించి అధికారులకు సూచనలు చేశారు. ఈ వరదల పట్ల జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పురాతన ఇండ్లు, లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని అన్నారు. ఆనకట్టలు ప్రమాద అంచున ఉన్నట్టు గుర్తిస్తే వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలన్నారు. వరద ప్రవాహం పెరిగి, ఆనకట్టలు ప్రమాద స్థాయికి చేరకముందే, ముందస్తు చర్యలు వేగవంతం చేయవలసిందిగా సంభందిత ఇరిగేషన్ అధికారులకు సూచించడం జరిగింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా జలాశయాలు చెరువులు, కుంటలు నిండు కుండలా మరే అవకాశం ఉందని, పొంగిపొర్లుతున్న వాగులు వంకలను చూడడానికి, దాటడానికి ప్రయత్నించకూడదన్నారు. మంగళ వారం రాయికోడ్ మండలం లోని యుసుఫ్ పూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనే వ్యక్తి పిట్టవాగు దాటుతు ప్రమాదవశాత్తూ మృతి చెందాడని పిట్ట వాగును సందర్శించిన ఎస్పీ గ్రామ ప్రజలతో మాట్లాడుతూ.. వరద ప్రవాహం వచ్చే సమయంలో ఎవ్వరూ వాగును దాటాడానికి ప్రయత్నించకూడదని, సూచించారు. అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739 ను సంప్రదించవలసిందిగా సూచించారు. ఈ సందర్శనలో ఎస్పీ వెంబడి జహీరాబాద్ డీఎస్పీ సైదా నాయక్, టౌన్ ఇన్స్పెక్టర్ శివలింగం, రూరల్ ఇన్స్పెక్టర్ హనుమంతు, సబ్ డివిజన్ ఎస్ఐలు తదితరులు ఉన్నారు.





## ముందస్తుగా రెడ్ అలర్ట్ జారీ

**ఝరాసంగం ఆగస్టు 13 (సిరి న్యూస్) :** రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ముందస్తుగా రెడ్ అలర్ట్ జారీ చేసినందున ప్యాలవరం గ్రామ ప్రజలు ఈ దారి గుండా వెళ్ళ రాదని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సూచించారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని బిడకన్నె,ఏడాకులపల్లి,పొట్టిపల్లి,జీర్లపల్లి,ప్యాలవరం గ్రామాల వాగులు ఉధృతంగా ప్రవహించిన నేపథ్యంలో బుధవారం పొట్టిపల్లి, ప్యాలవరం గ్రామాల వాగులను ఎస్పీ పరిశీలించారు.భారీ వర్షాలు ఉన్నందున పొట్టిపల్లి శివారులోని నారింజవాగు, రేజింతల్ గ్రామ సమీపంలో గల మామిడి వాగు,ప్యాలవరం వాగుల మీదుగా వెళ్ళే దారులను మూసివేసి ఆయా గ్రామాల ప్రజలు వారివారి పని నిమిత్తం బయటకు వెళ్ళేందుకు ప్రత్యామ్నయ మార్గంలో వెళ్ళేలా చూడాలని అధికారులను ఆదేశించారు.కర్నాటక,మహారాష్ట్రల నుండి శ్రావణ మాసం పురస్కరించుకుని ఝరాసంగం కేతకీ ఆలయానికి నిత్యం భక్తులు రేజింతల్ మీదుగా వస్తుంటారని ఎస్పీ దృష్టికి తీసుకురాగా ముందస్తుగా దారి మళ్ళించినట్లు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్యాలవరం గ్రామస్తులు పని నిమిత్తం బయటకు వెళ్ళే వారు దేవరంపల్లి మీదుగా వెళ్ళాలన్నారు.చెరువులు, కుంటలు, వాగుల వద్దకు వెళ్ళరాదని గ్రామాలలో చాటింపు వేయించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఎస్పీ వెంట డీఎస్పీ సైదానాయక్,సీఐలు హన్మంతు, శివలింగం,ఎస్ఐ పాటీల్ క్రాంతికుమార్, పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్, గ్రామస్తులు ఉన్నారు.





# సింగూర్ ప్రాజెక్టులోకి భారీగా వరద

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పుల్కల్ ఆగస్టు 13 (సిరి న్యూస్) :** ప్రజలు సింగూర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో భారీ వర్ష సూచన వలన మరియు ప్రాజెక్టుకు లోకి 5,000 క్యూసెక్కులు వరద నీరు వస్తున్నది. కావున, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రాజెక్టు పవర్ హౌస్ మరియు ప్రాజెక్టు గేట్ల ద్వారా వరద నీటిని ఈరోజు ఏ సమయంలోనైనా నదిలోకి వదలడం జరుగుతుంది. ప్రాజెక్టు దిగువ ప్రాంతాల వారు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోగలరు. మంజీరా నది పరివాహక ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా పశువులు, గొర్ల కాపరులు మరియు చేపల వేటకు పోయే వారు నది లోనికి వెళ్ల రాదని ఏఈ మహిపాల్ తెలియజేశాడు.



## నేడు సంగారెడ్డి జిల్లాలోని విద్యాసంస్థలకు సెలవు

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 13 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లాలో గత నాలుగు రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సంగారెడ్డి జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఇతర పాఠశాలలకు రేపు సెలవు ప్రకటించినట్లు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. డిఈఓ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని రకాల ప్రిన్సిపల్స్ ఈ విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు.



# వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు
- గర్భిణీలను ముందుగానే సమీప ఆసుపత్రులకు తరలించాలి
- బ్రిడ్జిలు వాగులు వంకల వద్దకు ప్రజలు వెళ్లద్దు
- అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు బయటకు రావద్దు
- కంట్రోల్ రూమ్ నెంబర్ 08455 276155
- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య
- ఎస్పీ పరితోష్ పంకజ్ తో కలిసి వరద ప్రభావ ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 13 (సిరి న్యూస్) :** జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వాగులు వంకలు పొంగి పొర్లు తున్నాయని ఈ వరదల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. జిల్లా ఎస్పీ పరి తోష్ పంకజ్ తో కలిసి కలెక్టర్ బుధవారం జహీరాబాద్ నుండి బూచినెల్లి గ్రామం వెళ్లే మార్గంలో ఉన్న బ్రిడ్జిని కలెక్టర్ పరిశీలించారు. నారింజ వాగు నుండి వచ్చే వరదను ఎస్పీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ అధికారులు, నారింజవాగు పరివాహక ప్రాంతం వివరాలను తెలిపే మ్యాపు ద్వారా కలెక్టర్కు వరద ఉధృతిని వివరించారు. భారీ వర్షాల కారణంగా జహీరాబాద్ న్యాల్కల్ తదితర ప్రాంతాల్లో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో ఆయా ప్రాంతాలలో స్థానిక పరిస్థితులను కలెక్టర్ ఎస్పీలు సమీక్షించారు. భారీ వర్షాలు ఈదురుగాలును వరద ప్రవాహాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా నదులు, వాగులు, చెరువులు, కల్వర్టులు, బ్రిడ్జ్ ల వద్దకు ప్రజలు వెళ్లకూడదని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితులలో తప్ప, ప్రయాణాలు చేయకూడదని సూచించారు. అన్ని శాఖల అధికారులు సిబ్బంది, తమ కార్యస్థానాలలో అందుబాటులో ఉండి ప్రజలకు తక్షణ సహాయక చర్యలు అందించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. వర్షాలు , గాలులు ఎక్కువగా ఉన్న సమయంలో విద్యుత్ స్తంభాలు వైర్లు ట్రాన్స్ఫార్మర్లు తాకరాదని కరెంటు ప్రమాదాల నుండి రక్షణ కోసం అందరూ సరైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎస్పీలు న్యాల్కల్ మండలం నారింజ వాగుకు వర్షానికి వచ్చే వరదను కలెక్టర్ ఎస్పీలు పరిశీలించారు. నారింజ ప్రాజెక్టు నీటి సామర్థ్యం ఎంత ఉంది అని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు వాగు దగ్గరికి ఎవరు రాకుండా చర్యలు తీసుకోవాలని నేటిపారుదల శాఖ అధికారులకు ఆదేశించారు. వాగు కు వరద ఏ ప్రాంతాల నుండి వస్తుంది వరద ఉధృతి ఎంత ఉండొచ్చు అనే విషయాలను నీటిపారుదల శాఖ అధికారులు నరింజ వాగు ప్రవహించే ఏరియా ను మ్యాపు ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మండలంలోని రాయిపల్లి గ్రామ శివారులోని జాతీయ రహదారి బ్రిడ్జిలు జిల్లా కలెక్టర్ ఎస్పీలు నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. వర్షాల కారణంగా ఎక్కడైనా అడ్డంకులు రహదారిలో దెబ్బతినే ప్రమాదం ఉంటే వెంటనే సమాచారం అందించాలని సూచించారు. భారీ వర్షాలు దృష్ట్యా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వర్షాల వల్ల ఇబ్బందులు కలిగిన వరద పరిస్థితిలో ఉంటే వెంటనే కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 08455 - 276155 కు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య , బూచి నెల్లి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. గ్రామంలో గర్భిణీలను గుర్తించి వర్షాల కారణంగా అనుకోని అత్యవసర పరిస్థితులు తలెత్తకుండా ముందుగానే వారిని సమీప ఆసుపత్రులకు తరలించాల్సిందిగా ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ సందర్భముగా జహీరాబాద్ ఆర్డీఓ రాం రెడ్డి, తహసీల్దార్ దశరథ్, నీటిపారుదల శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు వెంట ఉన్నారు.





# ముందస్తు జాగ్రత్తలు మస్ట్

- సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 13 (సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు, చంద్రశేఖర్ మాధురి, నారాయణ్ ఖేడ్ సబ్ కలెక్టర్, ఉమా హారతి, జిల్లా అధికారులతో కలిసి భారీ వర్షాల వల్ల తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు, ఇతర శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష సమావేశం నిర్వహించి ,వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య దిశా నిర్దేశం చేశారు. పట్టణాలు, గ్రామాలు, తండాలలో ప్రజలను కూడా అప్రమత్తం చేయాలని, ఎక్కడ కూడా ఏ చిన్న అవాంచనీయ సంఘటన చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది కార్యస్థానాల్లో అందుబాటులో ఉంటూ, క్షేత్రస్థాయి పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులు ఏర్పడితే వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా అన్ని విధాలుగా సన్నద్ధం అయి ఉండాలన్నారు. జిల్లాలో ఒకేసారి వర్షం కురిసే అవకాశం లేదని, అయితే అధికారులు ఎటువంటి నిర్లక్ష్యం చేయకుండా ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, అధికారులు, సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వాగులు , చెరువులు వద్దకు ప్రజలు వెళ్లకుండా అధికారులు అందుబాటులో ఉండి అప్రమత్తం చేయాలని, మత్స్యకారులు చేపల వేటకి వెళ్లరాదని, రాత్రి వర్షం కురిస్తే సహాయక చర్యలు చేపట్టెందుకు సిబ్బంది సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. రెవిన్యూ, పోలీస్, అధికారులు వాగుల వద్ద ఉంది ఎప్పటికప్పుడు నీటి ఉధృతిని పరిశీలించాలన్నారు. అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి ప్రాణం, ఆస్తి నష్టం జరగకుండా చూడాలన్నారు. లోతట్టు ప్రాంతాలలో ఇండ్లలోకి వరద నీరు వచ్చే అవకాశంవున్న ప్రాంతాలను గుర్తించాలని అన్నారు. వర్షాలకు కూలిపోయే అవకాశం వున్న పాత ఇండ్లు ముందుగానే గుర్తించాలని వారికి ముందుగానే పునరావాస కేంద్రాలు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే బృందాలను సిద్ధంగా ఉంచాలని, విద్యుత్ సరఫరా అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, తీగల సమీపంలో ప్రజలు వెళ్లకుండా హెచ్చరికలు జారీ చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు .వర్షాలకు దెబ్బతిన్న రహదారులనుండి వెంటనే ట్రాఫిక్ డైవర్షన్ ఏర్పాటు చేయాలి. మరమ్మత్తులు తక్షణం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పఠాన్ చెరువు నియోజకవర్గం పరిధి, హెచ్ఎండిఏ పరిధిలోని కాలనీలలో పర్యటించి లోతట్టు ప్రాంతాలను గుర్తించి సహాయకచర్యలు చేపట్టాలని ఆదేశించారు .



జాతీయ రహదారులు, ఓ ఆర్ ఆర్, ఇంటర్నల్ రోడ్లలో నీరు నిలవకుండా చర్యలు చేపట్టాలన్నారు . గ్రామ పంచాయతీ కార్యదర్శి మొదలుకుని జిల్లా పంచాయతీ అధికారి వరకు, ఆశాలు, ఏఎన్ఎంల నుండి జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి వరకు ఇలా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది అందరూ కార్యస్థానాల్లో ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అత్యవసర పరిస్థితి దృష్ట్యా సెలవులను కూడా రద్దు చేయడం జరిగిందని గుర్తు చేశారు. రానున్న 48 గంటలలో భారీ వర్షాలు కారణంగా ప్రజలు ఇంటి పరిసరాలలో పరిశుభ్రత ఉండే విధంగా,కాచి వడ పోసిన నీరు తాగాలని టామ్ టామ్ ద్వారా తెలియచేయాలని అన్నారు. సింగూరు జలాశయం గేట్లు తెరువనున్న నేపథ్యంలో దిగువన ఉన్న గ్రామాలను అధికారులు అప్రమత్తం చేయాలని ఆదేశించారు. వరద నీటి ఒత్తిడి పెరిగే అవకాశం ఉన్నందున మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా ముందస్తు హెచ్చరికలు జారీ చేయాలనీ అధికారులను ఆదేశించారు. రాత్రి వేళల్లో ప్రత్యేక కాపలా సిబ్బందిని నియమించి పహారా ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్, రెవెన్యూ, పోలీసు, ఆర్అండ్ బీ, పంచాయితీరాజ్, ఇరిగేషన్, వైద్యారోగ్యం, పురపాలక శాఖ , తదితర శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేస్తూ, జిల్లాలో భారీ వర్షాల వల్ల ఎలాంటి ఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, నేడు గురువారం (ఆగస్టు 14) జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, డీఐఈఓ గోవిందరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వీడియో సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్, రెవెన్యూ ,ఇరిగేషన్, విద్యుత్ శాఖ, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, అన్ని సంబంధిత శాఖాధికారులు పాల్గొన్నారు.

# పంద్రాగస్టును అట్టహాసంగా నిర్వహించాలి

- 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముమ్మర ఏర్పాట్లు
- జిల్లా ఇన్‌చార్జి మంత్రిచే పతాకావిష్కరణ
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ కలెక్టరేట్ ఆగష్టు 13 (సిరిన్యూస్):** జిల్లాలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు,అదనపు ఎస్పీ మహేందర్, ఆర్డీవో రమాదేవి, ఆర్ అండ్ బి అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అటహాసంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి రానున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు.మంత్రి గారితో జాతీయ పతాక ఆవిష్కరణ, పోలీస్ శాఖ ద్వారా ముఖ్య అతిథులకు గౌరవ వందనం స్వీకరణ ఉంటుందన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసి సాంస్కృతిక ప్రదర్శనలు, స్టాల్స్ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశిలిస్తారని తెలిపారు.ఎటువంటి లోటుపాట్లు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మానసికొల్లాసానికి క్రీడలు దోహదం

- క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న ఉద్యోగులు
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ కలెక్టరేట్ ఆగష్టు 13 (సిరి న్యూస్) :** క్రీడలు మానసికుల్లాసానికి, శారీరదారుఢ్యానికి ఎంతోగానో దోహదపడతాయని ప్రతి ఒక్కరు ఏదో ఒక క్రీడపై మక్కువ ఏర్పరచుకుని ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలోని స్టేడియంలో యువజన క్రీడల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరిచుకొని 12,13తేదిలలో 2 రోజుల పాటు సాయంత్రం 5.00 గంటల నుండి పిఎన్ఆర్ ఇన్డోర్ స్టేడియం మరియు అవుట్ డోర్ స్టేడియం,నందు నిర్వహించడం జరిగిందన్నారు.ఉద్యోగులకు (మహిళలకు మరియు పురుషులకు) చెస్,క్యారం మరియు బాడ్మింటన్ లలో క్రీడా పోటీలను కలెక్టర్ బుధవారం పరిశీలించారు. క్యారమ్స్ చెస్, ఇండోర్ స్టేడియంలో బ్యాట్మెంటన్ ఆటలను కలెక్టర్ ఆడి క్రీడాకారులను ఉత్తేజపరిచారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ క్రీడలలో మొత్తం సుమారు 190 మంది ఉద్యోగులు నమోదు చేసుకున్నారని క్రీడలు మానసిక శారీరక ఆరోగ్యానికి దోహదపడతాయన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గెలుపొందిన క్రీడాకారులకు ఆగస్టు 15 రోజున ప్రశంసా పత్రాలు అందించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో యువజన క్రీడల నిర్వహణాధికారి దామోదర్ రెడ్డి,క్రీడాకారులు నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- కలెక్టర్ అధ్యక్షతన సీఎస్ఆర్ కమిటీ సమావేశం



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 13 (సిరి న్యూస్):** జిల్లాలో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ లో సిఎస్ఆర్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని అన్ని పరిశ్రమల నుండి సిఎస్ఆర్ నిధులు సేకరించాలని, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ను కలెక్టర్ ఆదేశించారు. గత మూడు సంవత్సరాలుగా జిల్లాలో ఉన్న అన్ని పరిశ్రమలు సిఎస్ఆర్ నిధులు ఎంత మేరకు ఖర్చు చేశాయి, అన్న వివరాలు అందజేయాలని పరిశ్రమల శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇంకా సిఎ స్ఆర్ నిధులు ఎన్ని నిధులు మిగిలి ఉన్నాయో సేకరించి, విద్య, వైద్య ఆరోగ్య వంటి అవసరమైన విభాగాలకు కేటాయించేందుకు జిల్లా పరిశ్రమల కేంద్రం మేనేజర్ , సిఎస్ఆర్ క్లస్టర్ అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. సిఎ స్ఆర్ నిధులతో జరుగుతున్న పనులు, ఇంకా ప్రారంభం కాని పనుల వివరాలను, సిఎస్ఆర్ నిధులు వినియోగిస్తున్న శాఖల నుంచి సేకరించేందుకు జిల్లా ప్రణాళిక అధికారికి ఆదేశాలు ఇచ్చారు. విద్యాశాఖలో సిఎస్ఆర్ నిధులతో అనుమతించబడిన పనుల వివరాలను జిల్లా విద్యాధికారి అందజేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో అనుమతించబడిన పనుల వివరాలను జిల్లా వైద్యాధికారి అందించాలి. సిఎస్ఆర్ నిధులతో పనులు చేపట్టే అర్హత కలిగిన కంపెనీల వివరాలు, 2025-26 ఆర్థిక సంవత్సరానికి అందుబాటులో ఉండే సిఎస్ఆర్ నిధుల వివరా లు సేకరించాలని సిఎస్ఆర్ కమిటీ సభ్యులకు ఆదేశించారు. ఇప్పటివరకు పూర్తయి న పనుల నాణ్యతను పరిశీలించి, అవసరమైతే సంబంధిత శాఖలకు స్వాధీనపరచాలని సూచించారు. అలాగే, జిల్లాలో అవసరము న్న పనులను గుర్తించి, వాటి వివరాలను సిఎస్ఆర్ కమిటీకి నివేదిక రూపంలో సమర్పించాలన్నారు. సిఎస్ఆ ర్ నిధులతో జరుగుతున్న పనుల నాణ్యత, నిర్మాణ ప్రమాణాలను ఈఈ సోషల్ వెల్ఫేర్ , సంబంధిత ఇంజినీరింగ్ శాఖల అధికారులు తనిఖీ చేయాలన్నారు. తదుపరి సమావేశానికి సిఎస్ఆర్ నిధులకు సంబంధించిన సమగ్రంగా వివరాలను సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ తుల్జా నాయక్ , సిపిఓ . బాలశౌరి, డిఏఓ వెంకటేశ్వర్లు, డిఐఈఓ గోవిందరావు, డి ఏం అండ్ హెచ్ ఓ, నాగ నిర్మల పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- మెదక్ జిల్లాను మాదకద్రవ్యాల నిర్మూలన రహితంగా తీర్చిదిద్దాలి
- నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించిన అదనపు కలెక్టర్ మెంచు నగేష్

**మెదక్ కలెక్టరేట్ ఆగస్టు 13 (సిరి న్యూస్) :** డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మెంచు నగేష్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నశా ముక్త్ భారత్ అభియాన్ 5వ వార్షికోత్సవం పురస్కరించుకొని జిల్లా మహిళ శిశు దివ్యాంగుల వయవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక ప్రతిజ్ఞను చేయించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీలకంగా ప్రతి ఒక్కరూ భాగస్వామి అవ్వాలని, మాదకద్రవ్యాల నిర్మూలనకు శక్తివంచన లేకుండా పోరాడాలని కోరారు.డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకిషన్, ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి,బీసీ సంక్షేమ అధికారి జగదీష్,మైనారిటీ జామ్లనాయక్, సిడిపిఓ హేమ భార్గవి, అధికారులు కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# భూభారతి చట్టం రైతులకు చుట్టం

- ఈ చట్టం ద్వారా పట్టా పాస్ బుక్ లో మార్పు చేర్పులు
- భూభారతి చట్టంపై అవగాహన కల్పించిన భూమి సునీల్



నర్సాపూర్ ఆగస్టు 13 (సిరి న్యూస్) : నర్సాపూర్ రైతు వేదికలో మండలాల తహసిల్దార్ శ్రీనివాస్ అధ్యక్షతన సాగు న్యాయ యాత్ర రైతు ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు భూమి సునీల్ ముఖ్య అతిథిగా హాజరైనారు ఆయన మాట్లాడుతూ రైతులు పంటలు సాగు చేసే సమయంలో ఎదుర్కొంటున్న సమస్యలు వాటి పరిష్కార కొరకు ప్రభుత్వం చేసిన చట్టాలపై రైతులకు అవగాహన కార్యక్రమం చేపట్టారు.. భూమి సమస్యలు వచ్చినప్పుడు నాణ్యత లేని విత్తనాలు క్రిమిసంహారక మందులు వాడినప్పుడు వాటి వలన నష్టం ఏర్పడినప్పుడు మోసాలు జరిగినప్పుడు , పంటల బీమా సమయంలో ఈ చట్టాలు ఉపయోగపడతాయి ఈ చట్టాలపై రైతులకు అవగాహనను కల్పించాలని ఉద్దేశంతో మారి లీవ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సాగు న్యాయ యాత్ర కార్యక్రమం చేపట్టినట్లు భూమి సునీల్ అన్నారు. 2025 భూభారత చట్టాల పై అవగాహన కల్పించారు భూమి ఉండి పట్టా పాస్ బుక్ లేకపోతే భూభారత చట్టం ప్రకారం మీ సేవ లో దరఖాస్తు చేసుకొని కొత్త పాస్ బుక్ పొందవచ్చు సర్వే నంబర్ లు లేకపోయినా పొరపాటు ప్రింటింగ్ అయిన భూమి తక్కువగా ఉన్న పట్టాదారుని పేరు ఇతర వివరాలు మార్పుటకు భూ భారతిలో వెసులుబాటు కల్పించారు అని అన్నారు..నకిలీ విత్తనాల వల్ల రైతుకు నష్టం కలిగితే రైతులకు పరిహారం పొందే విధంగా ప్రభుత్వం చట్టాలు తీసుకొచ్చిందని అన్నారు రైతులు విత్తనాలు కొనే సమయంలో రసీదు ప్యాకింగ్ కవరును, మందుల డబ్బాను ఉంచుకోవాల్సి ఉంటుంది వీలైతే కొన్ని విత్తనాలను జాగ్రత్తగా భద్రపరచుకోవాలి విత్తనాలకు సంబంధించిన సూచనలు తెలుపుతున్న కాగితమును జాగ్రత్తగా పెట్టుకోవాలి విత్తనాల వల్ల నష్టం కలిగితే సంబంధిత కంపెనీకి, డీలర్ కు సమాచారం ఇవ్వాలి, స్పందించకపోతే వినియోగదారుని చట్టం కింద వినియోగదారుని ఫోరంలో కేసు నమోదు చేయాలి రైతులకు నష్టపరిహారం కింద పరిహారం పొందవచ్చు విత్తనాలు కొనుగోలు చేసే మొత్తం నుండి దిగుబడి వచ్చే మొత్తం వరకు కంపెనీ రైతులకు ఆ మొత్తంను చెల్లించాల్సి ఉంటుంది అన్నారు.చెరువులను ఎవరైనా ఆక్రమిస్తే భూ ఆక్రమణ చట్టం 1905 ప్రకారం ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది అన్నారు. పంటలపై రుణాలు పంట సాగు విషయంలో బ్యాంకుల ద్వారా రైతులు రుణాలు పొందవచ్చు ఆర్బీఐ ఆదేశాల మేరకు రైతులకు బ్యాంకులు రుణాలు ఇవ్వాలి ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్తులు రైతులను వేధిస్తే తెలంగాణ మనీ లీడర్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటారు చిన్న రైతులకు రుణాల నుండి విముక్తి పొందడం కోసం తెలంగాణ ప్రభుత్వం రుణ విముక్తి చట్టం 2016 ప్రకారం రుణ విముక్తి కమిషన్ ఆశ్రయించవచ్చు అన్నారు. రైతులు సాగు చేసే పంటలకు బీమా చేసినప్పుడే రైతులకు ధీమా ఉంటుందని రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు భూమి సునీల్ అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పంటల బీమా కోసం పథకాలు అమలు చేస్తున్నాయని రైతులకు కూడా ప్రీమియం చెల్లించి పంటల బీమా పొందవచ్చు అన్నారు. అకాల వర్షాలు కరువు పరిస్థితులు, తదితర కారణాల వల్ల పంట నష్టపోతే రైతులు బీమా పొందవచ్చు అన్నారు. భూమి రిజిస్ట్రేషన్ పట్టాదారు హక్కులు, చట్టపరమైన రక్షణ, భూ వివాదాల పరిష్కార మార్గాలపై విత్తన నష్టాల వల్ల తీసుకోవాల్సిన చట్టపరమైన చర్యలపై రైతులకు సమగ్రంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతు కమిషన్ చైర్మన్ ఓ ఎస్ డి వెంకట హరిప్రసాద్, భూదాన్ బోర్డు మాజీ చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి, లీవ్ సంస్థ న్యాయవాదులు, ప్రతినిధులు అభిలాష్ జీవన్ మల్లేష్ ప్రవీణ్ సందీప్, చంద్రశేఖర్ రెడ్డి, నర్సాపూర్ పీఏసీఎస్ చైర్మన్ రాజు యాదవ్ మండల వ్యవసాయ అధికారులు శ్వేతా కుమారి,దీపిక అధికారులు రైతులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



చిన్నశంకరంపేట ఆగస్టు 13 (సిరి న్యూస్) : మండలంలోని జంగరాయి గ్రామానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బందేల ప్రభాకర్ తల్లి మాజీ సర్పంచ్ బందెల జ్యోతి అత్తమ్మ, అలాగే అదే గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గడ్డం సురేష్ తల్లి అనారోగ్యంతో చనిపోయిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను బి.ఆర్.ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు లావణ్య రెడ్డి, మండల మాజీ రైతు బంధు అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, శంకరంపేట సహకార సంఘం చైర్మన్ అంజిరెడ్డి, మండల నాయకులు సుంకరి కుమార్ గౌడ్, పడాల శ్రీనివాస్, బాచుపల్లి యాదగిరి, ఆవుల రవీందర్ రెడ్డి, లాలు నాయక్, పాండు, బందేల సుధాకర్, దాసరం శంకర్, ఇమ్మడి నరేష్, బైండ్ల రాజ్ కుమార్, అత్తెలి నాగరాజు, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు దూరంగా ఉండండి

- జూనియర్ కళాశాల విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలనపై ప్రతిజ్ఞ
- ఎస్సై శ్రీనివాస్ గౌడ్




పాపన్నపేట ఆగస్టు 13 (సిరి న్యూస్) : యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు. పాపన్నపేట జూనియర్ కళాశాలలో జరిగిన నశాముక్త కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ, మత్తు పదార్థాల జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో, డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు మంచి అలవాట్లను అలవర్చుకుని జీవిత లక్ష్యాలను చేరుకోవాలని, ఎక్కడైనా డ్రగ్స్ అమ్మకాలు లేదా కొనుగోళ్లు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సైబర్ నేరాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారీ జాతీయ జెండాతో తిరంగా ర్యాలీ

నర్సాపూర్, ఆగస్టు 13 (సిరి న్యూస్) : 79 వ స్వాతంత్ర్య దినోత్సవ ఉత్సవాల్లో భాగంగా బుధవారం నర్సాపూర్ పట్టణ కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు పట్టణ అధ్యక్షులు చంద్రయ్య నీలి నాగేష్ నర్సాపూర్ పట్టణ అధ్యక్షులు రాజు బోర్వెల్ రాంరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది భారీ జాతీయ జెండా తో తిరంగా ర్యాలీ నర్సాపూర్ జాతీయ రహదారి మీదుగా ప్రధాన వీధుల గుండా ర్యాలీ సాగింది ఈ ర్యాలీలో వివిధ కళాశాల పాఠశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్గొస్ మల్లేష్ గౌడ్ బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్ పాల్గొన్నారు వారు మాట్లాడుతూ కుల, మత, ప్రాంతాలకు అతీతంగా భారతీయులలో జాతీయతను పెంపొందించడం, "ఆపరేషన్ సింధూర్" విజయోత్సవాన్ని హృదయపూర్వకంగా స్వాగతించడం, దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన అమర వీరులను స్మరించడము అలాగే భారత్‌ని అభివృద్ధి దిశలో నడపడానికి స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించే దిశగా "స్వదేశీ జాగరణ" వంటి కార్యక్రమాలను ప్రోత్సహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు రమేష్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ,పెద్ద రమేష్ గౌడ్ నర్సాపూర్ మాజీ కౌన్సిలర్ బుచ్చేష్ యాదవ్ రాజేందర్ అసెంబ్లీ కన్వీనర్ రమణారావు జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్ జిల్లా కార్యవర్గ సభ్యులు బాలరాజు నర్సాపూర్ పట్టణ మాజీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ బీజేవైఎం నాయకులు అరవింద్ మండల ఉపాధ్యక్షుడు సంజీవరెడ్డి బాలరాజు , శ్రీకాంత్ చారి , మండల ప్రధాన కార్యదర్శి నాగేష్ యాదగిరి మండల ప్రధాన కార్యదర్శి అశోక్ సాదుల మండల నాయకులు శ్యామ్ గౌడ్ గారు,



బీజేవైఎం నాయకులు శ్రీనివాస్ జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రజలు పాల్గొనడం జరిగింది



# పోలీసు బలగాలతో విస్తృత తనిఖీ



కౌడిపల్లి ఆగస్టు 13 (సిరి న్యూస్): మండల కేంద్రమైన కౌడిపల్లి బస్టాండ్ ఆవరణ పరిసర ప్రాంతాలలో బుధవారం కౌడిపల్లి ఎస్సై రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు ప్రత్యేక బృందం పర్యవేక్షణలో జాగిలాలతో విస్తృతంగా తనిఖీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల నిర్మూలలో భాగంగా తనిఖీలు నిర్వహించమన్నారు తనిఖీ ప్రదేశాలలో మాదగ్రద్రవ్యాల ఎలాంటి అక్రమ రవాణా గాని వినియోగంగాని జరిగినట్లయితే వరకు గుర్తించే ఆస్కారం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప్పొంగిన అభిమానం

- గ్రామ గ్రామాన నిరాజనం
- మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డికి ఘన స్వాగతం
- తునికి నల్ల పోచమ్మ దేవి ఆలయం
- కౌడిపల్లి లోని మార్కండేయ మహర్షి మహేశ్వరాలయం
- అభయ సీతారామాలయం, పోచమ్మ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కౌడిపల్లి ఆగస్టు 13 (సిరి న్యూస్) :** మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి శస్త్ర చికిత్స, ఆరు నెలల విరామం తర్వాత కౌడిపల్లి స్వగ్రామానికి బుధవారం రాకను పురస్కరించుకొని స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు ,అభిమానులు సన్నిహితులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. భారీ కాన్వాయ్ ఏర్పాటుచేసి పూల వర్షం కురిపిస్తూ టపాసుల మోత తో మదన్ రెడ్డికి జై అంటూ నినాదాలు చేస్తూ ఘన స్వాగతం పలికారు ముందుగా తునికి నల్ల పోచమ్మ ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కౌడిపల్లి లో నూతనంగా నిర్మిస్తున్న మార్కండేయ స్థలాన్ని సందర్శించారు . అలాగే అభయ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, మహా నగర్ సొసైటీ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ చిన్నంరెడ్డి, జిల్లా గౌడ జన హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్, మదన్ రెడ్డిని పూల మాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా మదన్ రెడ్డి తన చూపించిన ఆధార అభిమానాలకు ఆ భగవంతుడి కృప కటాక్షాలతో ప్రజలంతా సుభక్షంగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం జిల్లా కోశాధికారి శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షుడు సున్నం సతీష్, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మాటూరి శాఖయ్య, గ్రామ అధ్యక్షుడు మల్లేశం, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శేట్టయ్య, యూత్ ఉపాధ్యక్షుడు తిరుమలేష్, నాయకులు సత్యనారాయణ గౌడ్ పుండరీకంగౌడ్, మాజీ ఎస్ఎంసి చైర్మన్ జగన్, కె లక్ష్మణ్ , పాండు, ఈ లక్ష్మణ్, మోతిలాల్ గౌడ్ పెంటగౌడ్, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

## విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేయాలి

- మండల విద్యాధికారి బుచ్చ నాయక్



**శివంపేట్ ఆగస్టు 13(సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని చిన్న గొట్టిముకుల ఉన్నత పాఠ శాల లో మండల స్థాయి టిఎల్ఎం మేళ నిర్వహించారు విద్యార్థులకు సులభంగా విద్య అర్థం కావడానికి మరి యు పిల్లలు ఆసక్తిగా నేర్చుకోవడానికి ఈ టి ఎల్ ఎం ఉపయోగపడుతుంద ని ఎంఈఓ బుచ్చా నాయక్ అన్నారు.  ఈ టి ఎల్ ఎం ను (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) ప్రతి పాఠశాలలో ఉపయోగించి విద్యార్థులకు విద్యాబోధన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయ నిర్ణీతలు గా వేణుగోపాల్, సురేందర్, సునంద ఇందుమతి,మరియు వారి టీం సభ్యులు పాల్గొన్నారు ఈ మేళలో పాల్గొన్న పాఠశాలల నుంచి 10 ఉత్తమమైన టి.ఎల్.ఎమ్ ను జిల్లా స్థాయికి పంపడం జరుగుతుందని మండల విద్యాధికారి బుచ్చా నాయక్ తెలిపారు.

## విద్యుత్ వైరు తెగి డెయిరీ ఫామ్‌షెడ్డు దగ్ధం




- రెండు గేదేలు, ఐదు దూడలు మృతి

**శివంపేట్ ఆగస్టు 13 (సిరి న్యూస్) :** శివంపేట్ మండల కేంద్రంలోని బొజ్జ తాండలో చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం బోజ్యా తాండాకు చెందిన బానోతు లక్ష్మణ్ అనే రైతు ఊరి బయట డెయిరీ ఫామ్ షెడ్డు వేసుకొని ఉపాధి పొందుతున్నాడు. బుధవారం రాత్రి సమయంలో ప్రమాదవశాత్తు షెడ్డుకు మంటలు అంటుకొని రెండు బర్రెలు, ఐదు దుడ్డెలు మంటలకు కాలి మృతి చెందాయి. షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయని, లేదా పక్కనే గడ్డి వాముకు మంటలు అంటుకొని అగ్ని ప్రమాదం జరిగి ఉండవచ్చని గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రెండు రోజుల క్రితమే మూడు లక్షల పదివేలు పెట్టి రెండు బర్రెలను కొనడం జరిగిందని బాధితులు వాపోయాడు. వీటి విలువ సుమారు రూ. 5 లక్షల వరకు ఉంటుందని ప్రభుత్వంఅధికారులు ఆర్థికంగా ఆదుకోవాలని బాధితుడు లక్ష్మణ్ కోరాడు. సంఘటన స్థలానికి మండల రెవెన్యూ అధికారి కమలాద్రి చారి ఆదేశాల మేరకు ఆర్ ఐ కిషన్ సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా చేశారు. అనంతరం ఆర్ఐ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం వచ్చే విధంగా ప్రయత్నం చేస్తాము అని అన్నారు.

## వర్షాల వల్ల కరెంటు లైన్లకు దూరంగా ఉండాలి

- విద్యుత్ ఏఈ రాజ్ కుమార్



**మనోహరాబాద్, ఆగస్టు 13 (సిరి న్యూస్):** వర్షాల కారణంగా రైతులు గాని ప్రజలు గాని విద్యుత్తు లైనులకు దూరంగా ఉండాలని విద్యుత్ ఏ ఈ రాజ్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున తెగిపడిపోయిన విద్యుత్ వైర్లు ఉంటే వాటిని తాకవద్దని తెలిపారు. వ్యవసాయ పొలాలలో, గ్రామాలలో ఉన్న ట్రాన్స్ఫార్మర్ వద్ద ఫీజుల సమస్య ఉంటే సొంతగా పనులు చేసుకోరాదని, ఏదైనా సమస్య ఉంటే విద్యుత్ అధికారుల దృష్టికి తెచ్చి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. నివాస గృహాల వద్ద ఉన్న విద్యుత్ స్తంభాల పైన సర్వీస్ వైర్లు ఉడిపోతే లైన్మెన్ లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఏమైనా విద్యుత్ సమస్యల పైన అత్యవసరమైతే 8712473363 తనకు ఈ నెబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు .

## లిఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో సాగున్యాయ యాత్ర

**చేగుంట ఆగస్ట్ 14 (సిరి న్యూస్) :**(సాగు న్యాయ యాత్రలో భాగంగా మెదక్ జిల్లా చేగుంట మండలంలోని రైతు వేదిక వద్ద, రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించరు. ఈ కార్యక్రమానికి రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు శ్రీ భూమి సునీల్ అధ్యక్షత వహించారు. అనంతరం లీఫ్స్ సంస్థ ఆధ్వర్యంలో "రైతులకు చట్టాలను చుట్టాలు చేయడం" అనే లక్ష్యంతో చర్చ నిర్వహించారు.ఈ సమావేశంనికి శ్రీ భూమి సునీల్ , రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు శ్రీ హరి వెంకట ప్రసాద్ , ఓఎస్డీ (రైతు కమిషన్ చైర్మన్ ) శ్రీ గున్న రాజేందర్ రెడ్డి , భూదాన్ బోర్డు మాజీ చైర్మన్ లీఫ్స్ సంస్థ ప్రతినిధులు,న్యాయవాదులు, జీవన్,అభిలాష్,మల్లేశ్,ప్రవీణ్,సందీపు, తాసిల్దార్ శ్రీకాంత్, వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ , ఏఈఓ మాధవి, భూపాల్, అధికారులు , రైతులు పాల్గొన్నారు.



## అధ్యాపక పోస్టులకు ఆహ్వానం

- ప్రిన్సిపల్ సత్యవతి



**కొల్చారం ఆగస్టు 13 (సిరి న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల కొల్చారం నందు ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్ సత్యకుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గణితంలో ఒకటి, ఆంగ్లంలో ఒకటి, రసాయన శాస్త్రంలో ఒక పోస్టు ఖాళీగా ఉన్నాయని ఆమె తెలిపారు. అర్హులైన మహిళా అభ్యర్థులు బీఈడీతో పాటు సంబంధిత సబ్జెక్టులో పీజీ చేసి ఉండాలని ఆమె ఈ సందర్భంగా తెలిపారు .ఈనెల 20వ తేదీ బుధవారం వరకు సంబంధిత పత్రాలతో కళాశాలలో దరఖాస్తు చేసుకోగలరని ఆమె తెలిపారు.

# జాతీయ గ్రంథాలయ వేడుకలు

- గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్







**నర్సాపూర్, ఆగస్టు 13 (సిరి న్యూస్):** బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ. కళాశాలలో జాతీయ గ్రంథాలయ దినోత్సవం బి. బాపిరాజు,సురేష్, పర్యవేక్షణలో బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్ (1892-1972) జన్మదినాన్ని పురస్కరించుకుని భారతదేశంలో ఆగస్టు 12 జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని జరుపుకుంటారు. జాతీయ గ్రంథాలయ దినోత్సవాల భాగంగా బుధవారం బి వి రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ. కళాశాలలో జాతీయ గ్రంథాలయ దినోత్సవం బి. బాపిరాజు,సురేష్, పర్యవేక్షణలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్. కె. లక్ష్మీ ప్రసాద్ పాల్గొన్నారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మశ్రీ, డాక్టర్ ఎస్.ఆర్ రంగనాథ్ ఒక దార్శనిక లైబ్రేరియన్, గణిత శాస్త్రజ్ఞుడు , విద్యావేత్త, ఆయన లైబ్రరీ సైన్స్ యొక్క ఐదు నియమాలను,కోలన్ వర్గీకరణ వ్యవస్థను రూపొందించారని చెప్పారు ఇది భారతదేశంలో గ్రంథాలయాల పెరుగుదల , ఆధునీకరణకు బాగా ఉపయోగపడినదని చెప్పారు. విద్యార్థులు మంచి పుస్తకాలు, జర్నల్స్ చదవాలని వాటి ద్వారా మంచి విద్యతో పాటు మంచి ఉద్యోగ అవకాశాలు వస్తాయని తద్వారా తాము ఎంచుకున్న రంగాలలో ముందుకు పోవాలంటే పుస్తకం ఒక్కటే మార్గం చూపిస్తుందని చెప్పారు. ప్రస్తుత జీవన విధానంలో నిరంతర పఠనం అవసరమని తద్వారా మారుతున్న కాల పరిస్థితులకు అనుకూలంగా మార్పు చెందుటకు విద్యా మంచి మార్గం చూపిస్తుందని చెప్పారు. లైబ్రరీలు విద్యార్థులకు విద్యా భాండాగారాలు విద్యార్థుల సర్వతో ముఖాభివృధికి తీర్చిదిద్దేందుకు తమ కళాశాలకు మంచి గ్రంథ పాలకులు ఉన్నారని వారి సేవలు చిరస్మరణీయమైనవని మంచిగా ఉపయోగించుకొని విద్యార్థులు ముందుకు సాగాలని అన్నారు. పఠన అలవాట్లను ప్రోత్సహించడం, జ్ఞానాన్ని కాపాడుకోవడం, అభ్యాసం, పరిశోధన , సాంస్కృతిక అభివృద్ధి కోసం సమాచారాన్ని పొందడంలో లైబ్రేరియన్ల అమూల్యమైన సహకారాన్ని తెలియపరిచారు. ఈ సందర్భంగా శ్రీ గురజాడ అప్పారావు చెప్పిన "మతములన్నియు మాసిపోవును జ్ఞాన మొక్కటి నిలిచి వెలుగును" కందుకూరి వీరేశలింగం చిరిగిన చొక్క నైనా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో" అన్న మంచి మాటలను గుర్తు చేశారు. కళాశాల లైబ్రేరియన్ డాక్టర్ ఏ మల్లికార్జున మాట్లాడుతూ తమ కళాశాల నందు విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు లైబ్రరీ యొక్క ఆవశ్యకతను వివరించారు. అధ్యాపక బృందం వివిధ విభాగ అధిపతులు, డీన్స్ లైబ్రరీ స్టాఫ్ బి.కుమారస్వామి, ఏ.శ్రీవాణి, బి.మహేంద్ర, రవి నాయక్, ఎస్ రాజు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు

# ఘోర రోడ్డు ప్రమాదం

- ఆటోను ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు
- ఒకరు మృతి , పలువురికి తీవ్ర గాయాలు



**అల్లాదుర్గం, ఆగస్టు 13 (సిరి న్యూస్)** : అల్లాదుర్గం మండలం లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.మండలంలోని చిల్వెర్ వద్ద 161 వ జాతీయ రహదారి లో మందాపూర్ అండర్ పాస్ బ్రిడ్జి వద్ద ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందగా, మరొకరు విషమ పరిస్థితి ఉండగా, మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి డిపో ఆర్టీసీ బస్సు నారాయణఖేడ్ నుండి లింగంపల్లి వైపు వెళుతుండగా చిల్వెర్ బ్రిడ్జి వద్ద ఆగి ఉన్న ఆటో ను ఆర్టీసీ బస్సు ఢీకొనగా ఆటోలో ఉన్న ఐదు మందికి తీవ్ర గాయాలయ్యాయి. అందులో మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామానికి చెందిన ఉప్పరి బాలరాజు (22) మృతిచెందగా మరొకరికి విషమ పరిస్థితి ఉన్నట్లు ఎస్సై శంకర్ తెలిపారు. ఈ సంఘటన సమాచారం తెలుసుకున్న ఎస్సై తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని వారిని 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరో ముగ్గురిని నేషనల్ హైవే వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనతో గ్రామస్తులు ఏకమై జాతీయ రహదారిపై బైఠాయించారు. గతంలో పలుమార్లు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులతో సంబంధిత అధికారులతో మాట్లాడి నచ్చ చెప్పారు. గ్రామస్తులు హైవేపై బైఠాయించడంతో రెండు గంటలసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. మృతుడు స్వగ్రామం అప్పాజీపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి. ప్రమాదంలో గాయాలు అయిన వారు పోచయ్య చికోడు, ప్రవీణ్ మూసాపేట్, గోపాల్ పొడచన్ పల్లి, అంజయ్య అరికెల,ఆటోలో ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ఈ సంఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శంకర్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల మట్టికోసం సహకరించాలి

- డీఈ ఈకు వినతి పత్రం




**నార్సింగి, ఆగస్టు 13 (సిరి న్యూస్) :** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణానికి ఇబ్బందులు ఎదురు అవుతున్నాయి. పట్టణ కేంద్రానికి చెందిన కొందరు లబ్ధిదారులు బేస్మెంట్ వరకు నిర్మాణం చేసి, బేస్మెంట్ లో మట్టి నింపడానికి పడరాని పాట్లు పడుతున్నారు. మట్టి సరఫరా కు అనుమతులు లేవని, సరఫరా చేస్తే జేసీబీ, ట్రాక్టర్లు సీజ్ చేస్తారని, మట్టి సరఫరా చేయడానికి ఏ ఒక్కరూ ముందుకు రావడం లేదని లబ్ధిదారులు వాపోతున్నారు. బేస్మెంట్ లో మట్టి నింపకుండా నిర్మాణ బిల్లులు రావని, మిగతా నిర్మాణ పనులు పూర్తి చేయడం ఎలాగా అని బాధ పడుతున్నారు. ఇదే విషయమై టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఈరప్ప యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులు ఇరిగేషన్ శాఖ డి.ఈ శ్రీనివాస్ రెడ్డి ని బుధవారం కలిసి వినతి పత్రం అందజేశారు. తమకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించిన మట్టి సరఫరా కోసం సహకరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన డీ.ఈ శ్రీనివాస్ రెడ్డి, మట్టి విషయాన్ని కలెక్టర్ దృష్టి కి తీసుకుని వెళ్లి తగిన పరిష్కారం కోసం ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ నార్సింగి ఏఈ సాయి కిరణ్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు రాజేష్, నాయకుడు గణేష్ యాదవ్, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ప్రాజెక్టుకులోకి 5వేల క్యూసెక్కుల వరద నీరు

- అప్రమత్తంగా ఉండాలి
- తహసీల్దార్ శ్రీనివాస్ చారి

**కొల్చారం ఆగస్టు 13 (సిరి న్యూస్):** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రాజెక్టు పవర్ హౌస్ మరియు ప్రాజెక్టు గేట్ల ద్వారా వరద నీటిని ఈరోజు ఏ సమయంలోనైనా నదిలోకి వదలడం జరుగుతుంది. ప్రాజెక్టు దిగువ ప్రాంతాల వారు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోగలరు. మంజీరా నది పరివాహక ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా పశువులు, గొర్ల కాపరులు మరియు చేపల వేటకు పోయే వారు నది లోనికి వెళ్లరాదని కొల్చారం తాసిల్దార్ శ్రీనివాస్ చారి, పోలీసులు విజ్ఞప్తి.

## కొల్చారంలో ప్రైమరీ లెవెల్ మేళా




మండల కేంద్రమైన కొల్చారంలో విద్యాధికారి సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ రెడ్డి అంజయ్య మరియు ఇందులో మండల కేంద్రంలోని ఉపాధ్యాయ ఉపాధ్యాయులు వారి వారి పాఠశాలలకు సంబంధించినటువంటి టిఎల్ఎం ప్రదర్శించి వారి నైపుణ్యాలను తెలియజేయడం జరిగింది ఇందులోనుండి 10 మందిని జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగింది

# బస్సు కోసం విద్యార్థులు రాస్తారోకో



**చేగుంట ఆగస్టు 13 (సిరి న్యూస్) :** చేగుంట పట్టణ కేంద్రంలో గల మోడల్ స్కూల్ సమీపంలో,జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు బస్సు కోసం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాకు బస్సు కావాలి, న్యాయం జరగాలి, డి ఎం డౌన్ డౌన్ అంటూ,డిఎం రావాలి అని నినాదాలు చేస్తూ బస్సు ముందు కూర్చున్నారు. జూనియర్ కాలేజ్ ఉపాధ్యాయురాలు మాట్లాడుతూ, గవర్నమెంట్ కళాశాల 2009లో ప్రారంభం అయింది, అప్పటి నుండి మా కళాశాల పిల్లలకు సమస్యలు ఉన్నాయి. విద్యార్థిని విద్యార్థులు,చిన్న,చిన్న పల్లెటూర్ అయినటువంటి రెడ్డిపల్లి, అనంత సాగర్, చిన్న శివనూరు, కన్యారం, చందాయ్ పేట, పొలం పల్లి మొదలగు గ్రామాల నుండి నడిచి వస్తారు,. మేము ఆల్రెడీ చెప్పాము మీరు ఆటోలల్లో సేఫ్టీగా కళాశాలకు రమ్మని కానీ, ఒకసారి ఆటో యాక్సిడెంట్ అయినది,అప్పటినుండి పిల్లల తల్లిదండ్రులు ,ఆటోలో పంపడానికి భయపడుతున్నారు, వీళ్లకు ఆర్టీసీ బస్సు ఒకటే ఆధారం, ఇక్కడికి వచ్చే ఆర్టీసీ బస్సులు,ఒకటి దుబ్బాక , ఒకటి సిద్దిపేట, మెదక్ డిపో నుండి కళాశాల కు వస్తాయి. ఈ బస్సులు కూడా మోడల్ స్కూల్ ప్రారంభం అయినప్పటి నుండి వస్తున్నాయి. గత సంవత్సరం నుండి ఇప్పటివరకు జూనియర్ కాలేజీ విద్యార్థుల,విద్యార్థులను, బస్సు వాళ్ళు మా విద్యార్థులను ఎక్కించుకోవడం లేదు.మా విద్యార్థులు జూనియర్ నుండి నడుచుకుంటూ కాలేజీ కార్నర్ వరకు వస్తారు, అయినా కూడా ఆర్టీసీ బస్సు వాళ్ళు ఆపకుండా మోడల్ స్కూల్ లోపలికి వెళ్తారు. అక్కడ పిల్లల్ని ఎక్కించుకొని, మా పిల్లలు బస్సు లో,ఎక్కకుండా,ఆపకుండా వెళ్లిపోతాయి, విద్యార్థిని విద్యార్థుల . పిల్లల దగ్గర డబ్బులు ఉండవు ఆధార్ కార్డు మాత్రమే ఉంటదని, వారు కూడ విద్యార్థులు కాబట్టి వారిని కూడా,బస్సు ఎక్కించుకోవాలని కోరారు. ఈ విషయం తెలుసుకున్న చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని విద్యార్థిని విద్యార్థులకు సర్ది చెప్పి, వారికి న్యాయం జరిగేలా చేస్తానని చెప్పి అక్కడ నుండి వారిని పంపించారు.

# రాంగ్ రూట్, మైనర్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్‌పై చర్యలు

• ఎస్ఐ సృజన



**నార్సింగి, ఆగస్టు 13 (సిరి న్యూస్) :** మండల పరిధిలోని జాతీయ రహదారి 44 పై నార్సింగి ఎస్ఐ బీమరి సృజన సిబ్బంది తో పాటు వాహన తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాంగ్ రూట్ లో వస్తున్న వాహనదారులకు జరిమానాలు విధించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ, వాహనాలను రాంగ్ రూట్ లో నడపరాదని, మద్యం తాగి వాహనాలను నడప వద్దని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు లో ప్రయాణిస్తున్నప్పుడు సీట్ బెల్ట్ విధిగా ధరించాలని సూచించారు. మద్యం మత్తులో లేదా రాంగ్ రూట్ లో వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ అని, ప్రాణం విలువైనదని ఒక్క సారి పోతే తిరిగి రాదన్న విషయం గుర్తుంచుకోవాలని, ప్రమాదం లో ఒక వేళ ప్రాణాలు పోతే తమ పై ఆధార పడిన వారి గతి ఏమయి పోతుందో ఆలోచించుకోవాలని హిత బోధ చేశారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, మైనర్ డ్రైవింగ్ చాలా ప్రమాదమని అన్నారు. ప్రతీ ఒక్కరూ విధిగా వాహన దస్తావేజులు, సంభందిత వాహన డ్రైవింగ్ లైసెన్స్ లను కలిగి ఉండాలని,డ్రైవింగ్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని, లేకపోతే జరిమానాలు, చట్టరీత్యా కఠిన చర్య లు తీసుకుంటామని హెచ్చరించారు. తనిఖీ కార్యక్రమంలో స్థానిక ఏఎస్ఐ మిస్బాఉద్దీన్, కానిస్టేబుల్ బాలరాజు, మోహన్, కుత్బుద్దీన్ పాల్గొన్నారు.

# నూతన స్వయం సహాయక సంఘాల ఏర్పాటుపై శిక్షణ




**నార్సింగి, ఆగస్టు 13 (సిరి న్యూస్) :** నూతన స్వయం సహాయక సంఘాల ఏర్పాటు పై మండల కేంద్రంలోని రెడ్డి సంఘం లో వీ.ఓ, ఓ.బీ, వీ.ఓ.ఏ లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐకేపీ సీసీ శంకర్, సుల్తానా మాట్లాడుతూ ఈ నెల 30 లోగా నూతన స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేసి ఆన్లైన్ లో నమోదు చేయాలని అన్నారు. కొత్తగా వివాహాలు చేసుకుని వచ్చిన మహిళల తో నూతన స్వయం సహాయక సంఘాలు, అరవై సంవత్సరాలు పైబడిన వారితో వృద్ధుల సంఘాలు, దివ్యాంగుల సంఘాలు, కిషోర బాల బాలికల సంఘాలను వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సూచించారు. సంఘాలు ఆరు నెలలు పొదుపు చేస్తే, ఆ సంఘాలకు ప్రభుత్వం ఏడో నెలలో 15 వేలు రివాల్వింగ్ ఫండ్ కింద నిధులు మంజూరు చేస్తుందని, వీలైనంత ఎక్కువగా నూతన సంఘాలను ఏర్పాటు చేయాలని అన్నారు. నూతన సంఘాల ఏర్పాటు, ఆన్లైన్ నమోదు పై ఈ సందర్భంగా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు నవనీత, కార్యదర్శి నవనీత, కోశాధికారి ప్రవల్లిక అన్ని గ్రామాల వీ.ఓ.ఏ, ఓ.బీ, వీ.ఓ లు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలపై అవగాహన



**వెల్దుర్తి ఆగస్టు 13 (సిరి న్యూస్) :** ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్యాల నివారణ చర్యల గురించి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నేడు యువత అంతా మాదక ద్రవ్యాల వాడకం ఎక్కువగా చేస్తుందని, దానిద్వారా వారి భవిష్యత్తును వారే నాశనం చేసుకుంటున్నారన్నారు. మత్తు పదార్థాలు, సిగరెట్, గుట్కా, డ్రగ్స్ వాడకం వల్ల చాలామంది ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని, ఆరోగ్యంగా ఉండడానికి డ్రగ్స్ రహిత సమాజం ఉండాలని, విద్యార్థులు చిన్నప్పటి నుండి మాదకద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వాములు కావాలని, ఏ ఒక్కరు కూడా డ్రగ్స్ బారిన పడకుండా అమ్మకం కొనుగోలు లేకుండా చూడాలని, ఎవరైనా అక్రమ డ్రగ్స్అమ్మినట్లయితే ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. అధ్యాపక బృందం నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

• ఎస్ఐ శంకర్




**అల్లాదుర్గం ఆగస్టు 13 (సిరి న్యూస్):** మాదకద్రవ్యాలకు విద్యార్థులు అలవాటు కాకుండా దూరంగా ఉండాలని , వీటితో ఎన్నో అనర్థాలు జరిగే ఆస్కారం ఉందని ఎస్ఐ శంకర్ తెలిపారు.అల్లాదుర్గం మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు మారకద్రవ్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామి కావాలన్నారు.డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరించాలన్నారు. ఎవరు కూడా డ్రగ్స్ బారిన పడి బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు. ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్, నరసింహారెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు,అక్రమ రవాణా చేయడం చట్టరిత్య నేరమని , మత్తు పదార్థాలకు బానిసైతే అనారోగ్యానికి గురై కుటుంబాలు రోడ్డున పడుతుందన్నారు. అలాంటి దుస్థితి రాకుండా ఉండాలంటే వాటికి దూరంగా ఉంటే మంచిదని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుల బృందం పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోధన ఉపకరణాలు వినియోగించాలి

• మండల విద్యాధికారి నీరజ



**చేగుంట (సిరి న్యూస్) :** చేగుంట మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి మండల ఎంఈఓ నీరజ మాట్లాడుతూ, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ ఉపయోగించి, విద్యార్థులకు ఉపాధ్యాయులు, బోధించినప్పుడే, విద్యార్థులకు సులభంగా అర్థమవుతుందని అన్నారు, అనంతరం జిల్లా స్థాయికి ఎంపికైన ఉపాధ్యాయులకు, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘసంస్కర్త అయిత పరంజ్యోతి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ చంద్రకళ,కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు మల్లారెడ్డి, అమర్ శేఖర్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘ నాయకులు పాల్గొన్నారు




# మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణాపై అవగాహన

**• నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ**




**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 13 (సిరి న్యూస్) :** మహిళా శిశు వికాలంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆద్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ క్రింద మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా పై భారతీయ సంకేతిక విజ్ఞాన సంస్థ (ఐఐటి) హైదరాబాద్, కంది, సంగారెడ్డి జిల్లా యందు ఐఐటి విద్యార్థినీ విద్యార్థులకు అవగాహనా కార్యక్రమము నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమములో శ్రీమతి సౌజన్య, సెక్రటరి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి మాట్లాడుతూ ఎండిపిఎస్ చట్టం పై అవగాహనా కల్పించారు. మాదకద్రవ్యాల సరపరా ముఠాలు ప్రధానంగా విద్యార్థులనే లక్ష్యంగా చేస్తూ వారిని మాదకద్రవ్యాలకు అలవాటు చేసి వారి ద్వారానే మాదకద్రవ్యాల సరపరా చేస్తున్నారని, విద్యార్థులు వాటి కోసం నేరాలకు పాల్పడి తమ బంగారు భవిష్యత్తు నిర్వీర్యం చేసుకుంటున్నారని తెలిపారు. కావున యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. బి.చంద్ర శేఖర్ అడిషనల్ కలెక్టర్ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలో వివిధ శాఖ సమన్వయముతో సంగారెడ్డి జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు, మాదక ద్రవ్యాల దుర్వినియోగం పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అన్ని విద్యాసంస్థల మరియు విశ్వవిద్యాలయాలలో యాంటి డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని ఏదేని అసాంఘిక కార్యకలాపాలపై జిల్లా యంత్రాంగానికి తెలియపర్చాలని కోరారు. సంగారెడ్డి జిల్లా ను మాదక ద్రవ్య రహిత జిల్లా యే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పని చేస్తుందని తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి . కె.లలితా కుమారి మాట్లాడుతూ విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహనా కల్పించుటకై వివిధ శాఖల సమన్వయముతో తెలంగాణా ప్రభుత్వము మిషన్ పరివర్తన కార్యక్రమమును నిర్వహిస్తున్నట్లుగా తెలియజేసారు ఎవరైనా మాదకద్రవ్యాలను సేవిస్తున్న లేదా విక్రయిస్తున్న నషా ముక్త్ భారత్ అభియాన్ హెల్ప్ లైన్ నెం.14446 ఫోన్ ద్వారా తెలియజేయవచ్చని తెలిపారు. తదనంతరం మాదకద్రవ్యాల దుర్వినియోగం పై జిల్లా అధికారులు పోస్టర్స్ ఆవిష్కరించారు. విద్యార్థులచే నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమము యందు సౌజన్య, సెక్రటరి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి, బి.చంద్ర శేఖర్ అడిషనల్ కలెక్టర్, సత్తయ్య డిప్యూటి సుపరింటేన్డెంట్ అఫ్ పొలిసు, జిల్లా సంక్షేమ అధికారి కే.లలిత కుమారి, మహిళా శిశు వికాలంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ అధికారి, నవీన్ చంద్ర జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి, మొఘల్ ఖాసిం బేగ్ జిల్లా యువ జన క్రీడల శాఖ అధికారి, వెంకట్ రావు, రిజిస్ట్రార్ ఐఐటి హైదరాబాదు, ప్రశాంత్ కుమార్ డీన్ విద్యార్థుల విభాగము ఐఐటి హైదరాబాదు, మనోహర్ రెడ్డి, డి.యస్.ఓ. జిల్లా మెడికల్ హెల్త్ శాఖ, మహిళా శిశు దివ్యాంగుల, వయో వృద్ధుల సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల దుర్వినియోగ నిర్మూలనే లక్ష్యంగా నశా ముక్త్ భారత్ అభియాన్





**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 13 (సిరి న్యూస్):** జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశానుసారం, సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నశా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా, జిల్లాలోని వివిధ విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా ప్రదేశాల్లో మాదక ద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా నశా ముక్త్ ఆంటీ సోల్జర్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ..., రేపటి సమాజ నిర్మాతలైన యువత మాదకద్రవ్యాల, డ్రగ్ మహమ్మారి బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని, మత్తు పదార్థాల దుర్వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో నిర్వహించే పేరెంట్ -టీచర్ సమావేశాలలో డ్రగ్ నిర్మూలన అంశంపై చర్చించాలని, విద్యార్థుల ప్రవర్తనలో మార్పులు గమనించి, ఎవరు డ్రగ్‌కు అలవాటు పడుతున్నారో గుర్తించి, తగిన చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు సూచించారు. ప్రతి విద్యాసంస్థలో యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి, డ్రగ్ వినియోగం ఆనవాళ్లు ఉన్నట్లయితే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలన్నారు. డ్రగ్ బానిసలైన వారిని డీ-అడిక్షన్ సెంటర్లకు పంపించి, కౌన్సిలింగ్ అందించబడుతుందని తెలియజేశారు. జిల్లాలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం, గంజాయి సాగు, అక్రమ రవాణా నిర్మూలనకై ఏర్పాటు చేసిన సంగారెడ్డి జిల్లా నార్కోటిక్ అనాలసిస్ బ్రాంచ్ ద్వారా సత్:ఫలితాలు రాబట్టడం జరుగుతుంది అన్నారు. జిల్లాలో డ్రగ్ లేదా అక్రమ రవాణా సంబంధిత సమాచారం ఉన్నట్లయితే ఎస్-న్యాబ్ : 8712656777 కు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. రైతులు ఎవరైనా గంజాయి సాగు చేసినా లేదా అంతర పంటగా వేసినా, వారి భూములను జప్తు చేయడానికి సిఫారసు చేస్తామని హెచ్చరించారు. జిల్లా ప్రజలు మత్తు పదార్థాల వినియోగానికి పూర్తిగా దూరంగా ఉండి, మత్తు లేని భారత దేశం నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఎస్పీ పిలుపునిచ్చారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన నశా ముక్త్ ఆంటీ సోల్జర్ ప్రతిజ్ఞలో ఎస్-న్యాబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్, ఎఆర్ డిఎస్పీ నరేందర్, ఎస్‌బీ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఫింగర్ ప్రింట్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్, ఆర్.ఐలు రామరావ్, శ్రీనివాస్ రావ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# చట్టాలపై అవగహన

**• సంగారెడ్డి టౌన్ సీఐ రమేష్**

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 13 (సిరి న్యూస్) :** జిల్లా శిశు సంక్షేమ శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమం, నషా ముక్త్ భారత్ అభియాన్ సంయుక్త అవగాహన కార్యక్రమం, అలాగే అంతర్జాతీయ యువజన దినోత్సవం ప్రభుత్వ జూనియర్ బాలుర కళాశాల, సంగారెడ్డిలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సంగారెడ్డి టౌన్ సిఐ.రమేష్ మాట్లాడుతూ, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ భద్రత, పోక్సో చట్టం, మాదక ద్రవ్యాల ప్రమాదాలపై విశదీకరించారు. యువత చదువుపై దృష్టి పెట్టి, మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ చురుకైన పాత్ర వహించాలని, ఈ దిశగా అందరూ ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి, జిల్లా మహిళా సాధికారత కోఆర్డినేటర్ పల్లవి, హెల్త్ సూపర్వైజర్ విష్ణు, షిటీం సభ్యులు, కానిస్టేబుల్స్, విశాల, ఉమేర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించండి

- పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణానికి సీఎస్ఆర్ నిధులు కేటాయించండి
- బీహెచ్ఈఎల్ ఈడీని కోరిన ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్ చెరు, ఆగష్టు 13 (సిరి న్యూస్) :** అర్హత కలిగిన స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని బిహెచ్ఇఎల్ పరిశ్రమ యాజమాన్యాన్ని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. బుధవారం బిహెచ్ఎల్ పరిశ్రమ అడ్మిన్ కార్యాలయంలో పరిశ్రమ ఈడి భరణి రాజాతో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వివిధ అంశాలపై వారు చర్చించారు. ప్రధానంగా పరిశ్రమలో చేపడుతున్న ఉద్యోగాల భర్తీలో స్థానిక యువతకు ప్రాధాన్యత కల్పిస్తే నిరుద్యోగ సమస్యతో పాటు ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఈడి భరణి రాజా ఇటీవల 515 ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని, అర్హత కలిగిన నిరుద్యోగులు అందరూ సెప్టెంబర్ 12వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పటాన్ చెరు నియోజకవర్గానికి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు చేయడం జరిగిందని, భవన నిర్మాణం కోసం సి ఎస్ ఆర్ ద్వారా నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే జిఎంఆర్ కోరారు. దీంతో పాటు ఇక్రిస్సాట్ ఫెన్సింగ్ ఏరియాలో గల పురాతన దేవాలయాన్ని పునర్నిర్మానం చేయాలని కోరారు. పాలిటెక్నిక్ కళాశాల భవనం నిర్మాణం పూర్తయితే స్థానిక విద్యార్థులకు మెరుగైన విద్య అందుబాటులోకి వస్తుందని కోరారు. త్వరలోనే సంస్థ ఉన్నత అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. బిహెచ్ఈఎల్ ఏజిఎం సురన్ ప్రసాద్ పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో
# మందుల కొరత

ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సంగారెడ్డి ప్రతినిధి, ఆగష్టు 13 (సిరి న్యూస్) :** నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు, అన్న రోజులు మళ్లీ పునరావృతమవుతున్నాయి అని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో తీవ్ర స్థాయిలో మందులా కొరత, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సకల సౌకర్యాలతో ప్రభుత్వ వైద్యశాలలు బలోపేతమయ్యాయి. నేను పోత బిడ్డో సర్కారు దవాఖానకు అనేలా వైద్యులు, మందుల కొరత లేకుండా అత్యాధునిక వసతులతో పేద ప్రజలకు వైద్యం అందించాయి. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల సర్కారు దవాఖానల్లో అనేక సమస్యలు తిష్టవేశాయి. రోగులకు సరిపడా మందులు అందించలేని స్థితి చేరుకున్నాయి. విధుల్లో ఉన్న డ్యూటీ డాక్టర్లు అరకొరగా మందులు రాసి పంపిస్తున్నారు. వీటిలో కొన్ని రకాల మందులు దవాఖానలో లభిస్తుండగా, మరికొన్ని ప్రైవేట్ మెడికల్ షాపుల్లో కొనుగోలు చేయాల్సి వస్తుందని రోగులు వాపోతున్నారు. జ్వరం, తల తిప్పుతుందని దవాఖానకు వస్తే డాక్టర్ నాలుగు రకాల మందులు రాస్తే, ఇక్కడికి వస్తే ఒక్కటే రకం గోళీలు ఉన్నాయని, మిగితావి బయట కొనుక్కోవాలని అంటున్నారని, అధికారులేమో దవాఖానలో అన్ని పరీక్షలు చేస్తరు, మందులు ఉన్నయని అంటుంటే ఇక్కడ మాత్రం ఏం లేదు. రోటీన్‌గా ఉండే మందులు కూడా దొరుకుతలేవు. పూర్తి స్థాయిలో మందులను అందుబాటులోకి తేవాలి.

# భారీవర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

- తహసీల్దార్ పరమేశం



**గుమ్మడిదల రూరల్, ఆగస్టు 13 (సిరి న్యూస్) :** ప్రజలు అప్రమత్తంగా ఉండాలి గుమ్మడిదల మండల పరిధిలోని అన్ని గ్రామాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉంటూ విపత్తును ఎదుర్కోవాలని తహసిల్దార్ పరమేశం తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరవధికంగా పడుతున్న ఈ వర్షానికి పాడుబడ్డ ఇళ్లల్లో ఉండరాదని అలాగే చెరువులు కుంటలు నాలలు నిండి పొంగి పొర్లే అవకాశం ఉన్నందున గ్రామాల్లోని అధికారులు రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ చెరువులను కుంటలను 24 గంటలు పరిశీలిస్తున్న ప్రజలను అప్రమత్తం చేస్తూ కావలసిన జాగ్రత్తలు తీసుకోవాలని అవసరమైతే తప్ప ప్రజలు బయటకు రాకుండా ఇళ్లలోనే ఉంటూ ఎప్పటికప్పుడు గ్రామ మండల అధికారులతో అనుసంధానం ఏర్పరచుకొని సమాచారం చేరవేయాలని కోరారు అలాగే ప్రజలు వేడి నీరు వేడి ఆహారం తీసుకొని పలు రకాల వ్యాధులకు దూరంగా ఉండాలని సూచించారు ముఖ్యంగా ఈ సమయంలో సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున సాధ్యమైనంత మట్టుకు శుభ్రత పాటించి ఇళ్లల్లోనే ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు మలేరియా డెంగు టైఫాయిడ్ కలరా వంటి వ్యాధులు వ్యాపించకుండా కొద్దిగా ఆరోగ్యం పట్ల అనుమానం ఉన్న సందర్భంగా ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్యాధికారి పర్యవేక్షణలో తగు మందులు వాడుతూ జాగ్రత్త వహించాలని మండల ప్రజలకు తెలియజేశారు అత్యవసర సమయంలో 24 గంటలు అందుబాటులో ఉండే గ్రామ మండల అధికారులు సంప్రదించాలని కోరారు



# ప్రజల అప్రమత్తంగా ఉండాలి

- ఎస్ఐ సోమేశ్వరి

**కొండాపూర్, ఆగస్టు 13 (సిరి న్యూస్) :** కొండాపూర్ మండలంలోని వాగులు, కుంటలను ఎస్ఐ సోమేశ్వరి బుధవారం సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు భారీ వర్షాల నేపథ్యంలో పలు జాగ్రత్తలు, సూచనలు చేశారు. చెరువులు, కుంటల వద్దకు వెళ్లకూడదని, పిల్లలను తల్లిదండ్రులు వాగుల వద్దకు పంపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే 100కు లేదా 8 7 1 2 6 5 6 7 4 8కు డయల్ చేయాలని తెలిపారు.

# విద్యాభివృద్ధికి పరిశ్రమల తోడ్పాటు

- ఎంఈఓ నాగేశ్వర్ నాయక్



**పటాన్ చెరు, ఆగస్టు 13 (సిరి న్యూస్):** మండలంలో విద్యాభివృద్ధికి ఇక్కడి పరిశ్రమలు ఎంతో సహకారం అందిస్తున్నాయని మండల విద్యాధికారి వీపి నాగేశ్వర్ నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఇస్నాపూర్ ప్రాథమిక పాఠశాలలో సి ఎస్ ఆర్ నిధుల ద్వారా లిండే కంపెనీ వారు అందజేసిన నూతన కంప్యూటర్, టివి, లను విద్యార్థుల కు షూస్, ఇంకా ఇతర వస్తువులను ఆయన స్కూల్ కు అందించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎం ఈ ఓ మాట్లాడుతూ... ఇప్పటి సాంకేతిక యుగంలో కంప్యూటర్ ఎంతో అవసరం ఉంటుందని అన్నారు. విద్యార్థులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మాజీ ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ఎం వడ్ల పుష్పలత, ఇంచార్జ్ హెచ్ఎం శుభ రత్నం, సుగుణ, జ్యోతి, రాధా, ఆనంద్, శాంత, లీడ్ కంపెనీ జనరల్ మేనేజర్ కేఆర్ రంగస్వామి, ఏజీఎం మన్నే రమేష్ బాబు, ప్లాంట్ మేనేజర్ ఎస్ ప్రకాష్, ఏపీఎం సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలపట్ల అప్రమత్తంగా ఉండండి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరు, ఆగష్టు 13 (సిరి న్యూస్):** రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు కురియనున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సమయాల్లో మాత్రమే బయటకు రావాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రజలను కోరారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. రానున్న మూడు రోజుల్లో మరిన్ని భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని అన్ని స్థాయిల అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండాలని కోరారు. ప్రధానంగా వరద ముంపు ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి, ప్రజలకు తగు జాగ్రత్తలు సూచించాలని కోరారు. మండల స్థాయిలో కంట్రోల్ రూం లు ఏర్పాటుచేసి విద్యుత్తు, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో చెరువులకు గండ్లు పడకుండా చూడాలని సూచించారు. జిహెచ్ఎంసి, మున్సిపాలిటీల పరిధిలో డిఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో స్థానిక నాయకులతోపాటు పోలీసు సిబ్బందికి సమాచారం అందించాలని కోరారు